క్లుప్తంగా

రూరల్‌లో నాలుగు నామినేషన్లు



డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మంగళవారం నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి రాజేంద్రకుమార్ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తనయుడు ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద్ మాజీ సర్పంచ్ పాట్కూరి తిరుపతిరెడ్డి, ధర్మసమాజ్ పార్టీ నుంచి కొయ్య సుభాష్, రావుట్ల ప్రశాంత్ నామినేషన్లు వేసినట్లు తెలిపారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం



ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి, గన్నారం, ఎల్లారెడ్డిపల్లె గ్రామాల్లో ధర్పల్లి జెడ్పీటీసీ జగన్, బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అలాగే నల్లవెల్లి, గన్నారం గ్రామాల్లో పార్టీ కార్యాలయాలు ప్రారంభించారు. గన్నారం ముదిరాజ్‌లు బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ తీర్మాణం చేశారు. పలువురు యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. డీసీఎంఎస్ చైర్మన్ సంబరి మోహన్, ఎంపీపీ రమేష్ నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య, దాసు, కమార్, రఘు, లక్ష్మారెడ్డి, మోహన్ నాయక్, గడ్కోల్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేసిన పార్టీలను ఓడించండి

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలో యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేసిన పార్టీలను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ వద్ద మంగళవారం పీడీఎస్‌యూ వర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సిటీలను తీసుకువచ్చి ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. నాయకులు శివసాయి, అక్షయ్, ఆకాష్, దేవిక, లహరి, ప్రణయ, అనూష, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీకి శ్రీనివాస్ రాజీనామా



మోపాల్(నిజామాబాద్‌రూరల్): బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)కి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కఠా శ్రీనివాస్ రాజీనామా చేశారు. ఈమేరకు నగరశివారులోని బీఎస్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీలో చేరినప్పుడే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ టికెట్ ఇస్తానని అధిష్టానం మాట ఇచ్చారని గుర్తుచేశారు. చివరకు ఇతర పార్టీ నాయకులతో లోపాయికారీ ఒప్పందం చేసుకుని డబ్బులు వసూలు చేసి, పార్టీ అభ్యర్థిగా అనామకుడి పేరు ప్రకటించారని ఆరోపించారు. ఇక బీఎస్పీలో కొనసాగలేనని, పార్టీ సభ్యత్వానికి, నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. అలాగే రూరల్ మైనార్టీ కన్వీనర్ అర్షద్, నాయకులు ఎజాజ్, ఫర్దీన్, తదితరులు చేసిన రాజీనామా పత్రాలను రాష్ట్ర కార్యాలయానికి పంపిస్తామన్నారు. త్వరలోనే తన భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు.

పరీక్ష ఫీజులను తగ్గించాలి



ఖలీల్‌వాడి: నగరంలోని గిరిరాజ్ కళాశాలలో పెంచిన సెమిస్టర్ పరీక్ష ఫీజులను తగ్గించాలని పీడీఎస్‌యు నగర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నాయకులు ఆశుర్, నగేష్, మంగ, అర్చన, నజీర్, సంతోష్, వినయ, రేహన్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ఆర్మూర్‌కు కేటీఆర్ రాక

ఆర్మూర్: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గురువారం ఆర్మూర్ పట్టణానికి రానున్నట్లు పార్టీ శ్రేణులు మంగళవారం తెలిపాయి. ఆర్మూర్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన కేటీఆర్.. జీవన్‌రెడ్డి నామినేషన్ దాఖలుకు హాజరవుతారన్నారు. 2014, 2018 ఎన్నికల్లో సైతం జీవన్‌రెడ్డికి మద్దతుగా నామినేషన్ వేసే రోజున కేటీఆర్ ఆర్మూర్‌కు వచ్చినట్లు తెలిపారు.

‘అర్బన్’లో అభివృద్ధి శూన్యం

- బీజేపీ వస్తే అవినీతి లేకుండా పాలన
- నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా



నగరంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా ఆరోపించారు. నగరంలోని చంద్రశేఖర్‌కాలనీలో మంగళవారం ఆయన జిల్లా పార్టీ అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్యతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ అధికారంలోకి వస్తే చేపట్టనున్న అభివృద్ధి, ఇతర పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. నగరంలోని అన్ని డివిజన్లలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయని, కానీ ఎమ్మెల్యే అబద్దాలు ప్రచారం చేస్తూ మరోసారి గెలవాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నిజామాబాద్ అర్బన్‌లో పార్టీ కార్యకర్తలు, ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థిగా అర్బన్‌లో తనను ఆశీర్వదించాలని, అవినీతి, కమీషన్లు లేకుండా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. బూర్గుల ఇందిరా వినోద్, గోపిడి స్రవంతిరెడ్డి, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, ఎర్రం సుధీర్, నాగోళ్ల లక్ష్మీనారాయణ, పవన్, ప్రతాప్‌రెడ్డి, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

నామినేషన్ ర్యాలీని జయప్రదం చేయండి

నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థిగా బుధవారం నామినేషన్ దాఖలు చేస్తున్నానని, ఈసందర్భంగా నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పార్టీ శ్రేణులను కోరారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ర్యాలీకి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయేది డబుల్ ఇంజన్ సర్కార్ అని తెలిపారు. మహారాష్ట్ర ఎమ్మెల్యే రాజేష్ పడవి, అసెంబ్లీ ప్రభారీ అమర్‌సింగ్, నాయకులు, కార్పొరేటర్లు న్యాలం రాజు, లక్ష్మీనారాయణ, నారాయణ యాదవ్ స్రవంతిరెడ్డి, ప్రవళిక, సుక్క మధు, ఎర్రం సుధీర్, రోషన్, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి





మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా.. నాయకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: నగరాన్ని నా శక్తి మేర అభివృద్ధి చేశానని, మరో సారీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని జనార్ధన్ గార్డెన్స్‌లో మంగళవారం విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని ప్రతి విశ్వ బ్రాహ్మణుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశానన్నారు. అలాగే బీసీబంధు కింద రూ.1లక్ష ఆర్థిక సహాయాన్ని విశ్వబ్రాహ్మణులకు అందించానని తెలిపారు. నాగారంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాన్ని పునఃనిర్మిస్తామన్నారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. మేయర్ నీతూకిరణ్, నాయకులు సత్య ప్రకాష్, రేసు హనుమాండ్లు, చిరంజీవచార్యులు, గుత్ప సదానంద్ చారి, కటకం ప్రభుచారి పాల్గొన్నారు.

నిజామాబాద్‌నాగారం: రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా పేర్కొన్నారు. నగరంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మంగళవారం నగరంలోని భగత్‌సింగ్ కాలనీ, అర్సపల్లికి చెందిన వంద మంది బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గణేశ్ గుప్తా గులాబీ కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో జరిగిన అభివృద్ధి–సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు తెలిపారు. మేయర్ నీతూ కిరణ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సుజిత్‌సింగ్ ఠాకూర్, సూదం రవిచందర్, సిర్ప రాజు, మురళి, మతీన్, మీర్ ముంతాజ్ అలీ పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీదే విజయం





నాయకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే.. బాజిరెడ్డికి మద్దతు తెలుపుతున్న ముదిరాజ్‌లు

- రూరల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్ రూరల్: రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని పార్టీ రూరల్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ధీమా వ్యక్తం చేశారు. నగరంలోని ఆయన నివాసంలో మంగళవారం ఒలింపిక్ సంఘ జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని పాల్దా గ్రామానికి చెందిన మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పెద్దోళ్ల ప్రతాపరెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చూసి స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. సర్పంచ్ నవీన్, బీసీ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్, భాస్కర్ రెడ్డి, దేవన్న పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో మంగళవారం 350 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు, యువకులు, మహిళలు, వివిధ సంఘాల సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి బాజిరెడ్డి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఖిల్లా డిచ్‌పల్లిలోని ముదిరాజ్ కుటుంబాలు బీఆర్‌ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ తీర్మానం చేసి, బాజిరెడ్డికి అందజేశారు. రూరల్ ఇన్‌చార్జి గంగాధర్‌గౌడ్, చింత శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ గడ్డం రాధకృష్ణారెడ్డి, గజవాడ జైపాల్, మహేందర్‌రెడ్డి, లొక్కిడి గిరి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

వైభవంగా బోనాల పండుగ



డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం బోనాల పండుగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా గౌడ కులస్తులు బోనాలతో ఆలయానికి ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ వీ గంగాధర్‌గౌడ్ బోనం ఎత్తుకున్నారు. అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. గౌడ సంఘ అధ్యక్షుడు దశగౌడ్, సభ్యులు రమేష్‌గౌడ్, స్వామిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నరేష్‌గౌడ్, రామాగౌడ్ పాల్గొన్నారు.

‘గొర్రెల మందులు’ పంపిణీ



సిరికొండ: మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో పది గొర్రెల యూనిట్లకు ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారి బాబురావు మంగళవారం తెలిపారు. మందులతో పాటు ఒక్క యూనిట్‌కు వంద కిలోల దాణాను అందించినట్లు తెలిపారు. అలాగే జీవాలకు పీపీఆర్ వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు తెలిపారు. పశు వైద్య సహాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్, సతీష్, గంగాదాసు, గొర్రెల పెంపకందారులు పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడటం సరికాదు

బాల్కొండ: కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన మహిళలను బీఆర్‌ఎస్ నాయకులు బెదిరించడం సరికాదని వన్నెల్(బి) కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. గ్రామంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఇటీవల గ్రామానికి చెందిన మహిళలు కాంగ్రెస్ అభ్యర్థి సునీల్‌రెడ్డికి మద్దతు తెలిపారన్నారు. ఆ మహిళల ఇళ్లకు బీఆర్‌ఎస్ నాయకులు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందకుండా చేస్తామని బెదిరించారన్నారు నాయకులు రాజు, రాజు, దేవేందర్, సంతోష్ ఉన్నారు.

అన్ని నియోజకవర్గాల్లో బీజేపీ జెండా ఎగురవేస్తాం



మాట్లాడుతున్న బస్వా లక్ష్మీనర్సయ్య

సుభాష్‌నగర్: జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని, అభ్యర్థులందరూ ప్రచారంలో గెలుపు దిశగా దూసుకెళ్తున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య పేర్కొన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.నిజామాబాద్ అర్బన్, బాల్కొండ, ఆర్మూర్ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమం బుధవారం ఉంటుందని, ఈసందర్భంగా నిర్వహించే ర్యాలీలను జయప్రదం చేయాలని కోరారు.

నగరానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి రాక

నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ నామినేషన్ ర్యాలీకి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గ అభ్యర్థి అన్నపూర్ణమ్మ నామినేషన్ ర్యాలీకి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, ఆర్మూర్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి నామినేషన్ ర్యాలీకి కేంద్రమంత్రి అజిత్ భట్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. 9న బోధన్ అభ్యర్థి వడ్డి మోహన్‌రెడ్డి, 10న నిజామాబాద్ రూరల్ అభ్యర్థి దినేష్ కులాచారి నామినేషన్ వేస్తారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు ఓటు రూపంలో గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఎమ్మెల్యే రాజేష్ పడివి, అసెంబ్లీ ప్రభారీ అమర్‌సింగ్, అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, న్యాలం రాజు, లక్ష్మీనారాయణ, స్రవంతి రెడ్డి, ప్రవళిక, నారాయణ యాదవ్, సుక్క మధు, సుధీర్, విజయ్, కిషోర్, శివప్రసాద్ పాల్గొన్నారు.

జాగృతి కన్వీనర్ల నియామకం



సాయిచరణ్

నిజామాబాద్‌రూరల్: రూరల్ నియోజకవర్గంలోని మండల కమిటీలకు భారత జాగృతి సంస్థ కన్వీనర్లను నియమించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి నవీనా చారి, జిల్లా అధ్యక్షుడు అవంతిరావు సూచనల మేరకు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కన్వీనర్‌గా మల్లెల సాయిచరణ్, యువజన విభాగ కన్వీనర్‌గా సంతోష్ నాయక్, యువజన విభాగ కో – కన్వీనర్‌గా విక్కి, విద్యార్థి విభాగ కన్వీనర్‌గా ఆవుసుల రాము, రూరల్ మండలం కన్వీనర్‌గా గోదల జగన్ యాదవ్ నియమితులయ్యారు. సంస్థ ఆశయాలకు కట్టుబడి శక్తివంచన లేకుండా కృషి చేయాలని రూరల్ నియోజకవర్గ కన్వీనర్ సాయి చరణ్ వారికి సూచించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,200	వెండి (కిలో)	77,000
22 క్యారెట్స్	57,350		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
జిర్నిసకాయ	60	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 మా ఊరి పొలిమేర-2 -11.00.10.30
భగవంత్ కేసరి -1.30, 7.20
విధి(తెలుగు)-4.30

స్క్రీన్-2 లియో(తెలుగు)- 1.40 ,10.20
మా ఊరి పొలిమేర-2(తెలుగు)-4.40
ఘోస్ట్(తెలుగు)-7.30

స్క్రీన్-3 కీడా కోలా(తెలుగు)-10.40,1.40, 4.40, 7.30, 10.15

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 నరకాసుర(తెలుగు)-10.35
కోలా(తెలుగు)-1.35 7.40
భగవంత్ కేసరి(తెలుగు)-4.15
ఘోస్ట్(తెలుగు)-10.20

స్క్రీన్-2 మా ఊరి పొలిమేర-2(తెలుగు)-1.15, 7.30,10.20 -లియో(తెలుగు)-4.05

స్క్రీన్-3 మా ఊరి పొలిమేర-2 -10.30
విధి(తెలుగు)-1.20
టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-3.45
కృష్ణ ఘట్టం(తెలుగు)-7.10

స్క్రీన్-4 శంకర్ దాదా ఎంబీబీఎస్ -9.40
ఘోస్ట్(తెలుగు)-1.15
నరకాసుర(తెలుగు)-4.10
లియో(తెలుగు)-7.10
భగవంత్ కేసరి(తెలుగు)-10.35

దేవి మా ఊరి పొలిమేర-2(తెలుగు)
నటరాజ్ టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)
లలితామహల్ భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్ కీడా కోలా(తెలుగు)

బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్ రావాలి



గుండారంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి



కాంగ్రెస్‌లో చేరుతున్న ధర్మారం(బి) యువకులు

- నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

నిజామాబాద్ రూరల్: రాష్ట్రంలో పేదల బతుకులు బాగుపడలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ రూరల్ అభ్యర్థి రేకులపల్లి భూపతిరెడ్డి పేర్కొన్నారు. గుండారం, పాంగ్రా, గూడెం గ్రామాలలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. మూడోసారి బీఆర్‌ఎస్‌కు ఓటేస్తే గుండారం గుట్ట మొత్తం మాయమైపోతుందని ఎద్దేవా చేశారు. రూరల్ నియోజకవర్గంలో ఎంత మంది నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇచ్చారో ఎమ్మెల్యే బాజిరెడ్డి చెప్పాలన్నారు. మాట తప్పని, మడమ తిప్పని కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గుండారం గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ప్రకటిస్తామని తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్‌రెడ్డి, జిల్లా నాయకులు ముప్ప గంగారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పూర్ణచందర్ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొర్వ రాజేంద్ర ప్రసాద్, మహేందర్, రాజేశ్వర్, రాజేశ్వర్, సూర్య కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. రూరల్ అభ్యర్థి భూపతి రెడ్డి వారికి గులాబి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అమృతాపూర్ గంగాధర్, వాసు, ధర్మాగౌడ్, బాబి, నాగేశ్వరరావు, శ్రీధర్, చింతపల్లి రాధ, మధు, సన్నీ, పవన్ పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయం



బీజేపీలో చేరిన నాయకులతో కులాచారి దినేష్

మోపాల్: వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని, రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని పార్టీ రూరల్ అభ్యర్థి కులాచారి దినేష్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం కులాస్‌పూర్, సిర్‌పూర్‌తోపాటు కాస్‌బాగ్ తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ రాంసింగ్ వివిధ పార్టీల కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈసందర్భంగా వారికి దినేష్‌కుమార్ బీజేపీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. నాయకులు ద్యాప రవి, పద్మారెడ్డి, పృథ్వీరాజ్, అనిల్, అరవింద్, ఇలెందర్, కిరణ్ పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండల కేంద్రంతో పాటు గడ్కోల్ గ్రామాల్లో మంగళవారం బీజేపీ రూరల్ అభ్యర్థి దినేష్ కులాచారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమన్నారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన నాయకులు దినేష్ సమక్షంలో బీజేపీలో చేరారు. నాయకులు పద్మారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేశ్వర్, రంజిత్‌రెడ్డి, బాబురావు పాల్గొన్నారు.

సంక్షిప్తం

క్రీడాకారులకు అభినందన



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి)సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థినులు ఇటీవల నగరంలో నిర్వహించిన మహమ్మద్ ఇల్యాస్ బాబర్ మెమోరియల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడాకారులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ అర్బన్ అభ్యర్థిగా శివకుమార్



ఖలీల్‌వాడి: రాబోయే ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థిగా ఎం శివకుమార్ పోటీ చేయనున్నట్లు పార్టీ సీనియర్ నాయకులు పరుచూరి శ్రీధర్ తెలిపారు. నగరంలోని కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా శివకుమార్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం శివ కుమార్, నాయకులు నీలం సాయిబాబు, మురళి, సత్యం, జన్నారపు రాజేశ్వర్, ఆకుల అరుణ, మోహన్, రమేష్, రాజు పాల్గొన్నారు.

మోదీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు



ఇందల్వాయి: హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో మంగళవారం జరిగిన ప్రధాని మోదీ బహిరంగ సభకు రూరల్ బీజేపీ అభ్యర్థి దినేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. గన్నారం సర్పంచ్ మోహన్‌రెడ్డి, నాయిడి రాజన్న, చిన్ను, ప్రదీప్‌రెడ్డి, శ్రావణ్ ఉన్నారు.

క్లుప్తంగా

రూరల్‌లో నాలుగు నామినేషన్లు



డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మంగళవారం నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి రాజేంద్రకుమార్ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తనయుడు ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద్ మాజీ సర్పంచ్ పాట్కూరి తిరుపతిరెడ్డి, ధర్మసమాజ్ పార్టీ నుంచి కొయ్య సుభాష్, రావుట్ల ప్రశాంత్ నామినేషన్లు వేసినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి, గన్నారం, ఎల్లారెడ్డిపల్లె గ్రామాల్లో ధర్పల్లి జెడ్పీటీసీ జగన్, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అలాగే నల్లవెల్లి, గన్నారం గ్రామాల్లో పార్టీ కార్యాలయాలు ప్రారంభించారు. గన్నారం ముదిరాజ్‌లు బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ తీర్మాణం చేశారు. పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. డీసీఎంఎస్ చైర్మన్ సంబరి మోహన్, ఎంపీపీ రమేష్ నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య, దాసు, కమార్, రఘు, లకోష్మరెడ్డి, మోహన్ నాయక్, గడ్కోల్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేసిన పార్టీలను ఓడించండి

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలో యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేసిన పార్టీలను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ వద్ద మంగళవారం పీడీఎస్‌యూ వర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సిటీలను తీసుకువచ్చి ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. నాయకులు శివసాయి, అక్షయ్, ఆకాష్, దేవిక, లహరి, ప్రణయ, అనూష, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీకి శ్రీనివాస్ రాజీనామా



మోపాల్(నిజామాబాద్‌రూరల్): బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)కి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కఈ శ్రీనివాస్ రాజీనామా చేశారు. ఈమేరకు నగరశివారులోని బీఎస్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీలో చేరినప్పుడే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ టికెట్ ఇస్తానని అధిష్టానం మాట ఇచ్చారని గుర్తుచేశారు. చివరకు ఇతర పార్టీ నాయకులతో లోపాయికారీ ఒప్పందం చేసుకుని డబ్బులు వసూలు చేసి, పార్టీ అభ్యర్థిగా అనామకుడి పేరు ప్రకటించారని ఆరోపించారు. ఇక బీఎస్పీలో కొనసాగలేనని, పార్టీ సభ్యత్వానికి, నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. అలాగే రూరల్ మైనార్టీ కన్వీనర్ అర్షద్, నాయకులు ఎజాజ్, ఫర్దీన్, తదితరులు చేసిన రాజీనామా పత్రాలను రాష్ట్ర కార్యాలయానికి పంపిస్తామన్నారు. త్వరలోనే తన భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు.

పరీక్ష ఫీజులను తగ్గించాలి



ఖలీల్‌వాడి: నగరంలోని గిరిరాజ్ కళాశాలలో పెంచిన సెమిస్టర్ పరీక్ష ఫీజులను తగ్గించాలని పీడీఎస్‌యు నగర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నాయకులు అశుర్, నగేష్, మంగ, అర్చన, నజీర్, సంతోష్, వినయ, రేహన్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ఆర్మూర్‌కు కేటీఆర్ రాక

ఆర్మూర్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గురువారం ఆర్మూర్ పట్టణానికి రానున్నట్లు పార్టీ శ్రేణులు మంగళవారం తెలిపాయి. ఆర్మూర్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన కేటీఆర్.. జీవన్‌రెడ్డి నామినేషన్ దాఖలుకు హాజరవుతారన్నారు. 2014, 2018 ఎన్నికల్లో సైతం జీవన్‌రెడ్డికి మద్దతుగా నామినేషన్ వేసే రోజున కేటీఆర్ ఆర్మూర్‌కు వచ్చినట్లు తెలిపారు.

‘అర్బన్’లో అభివృద్ధి శూన్యం

- బీజేపీ వస్తే అవినీతి లేకుండా పాలన
- నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా


నగరంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా ఆరోపించారు. నగరంలోని చంద్రశేఖర్‌కాలనీలో మంగళవారం ఆయన జిల్లా పార్టీ అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్యతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ అధికారంలోకి వస్తే చేపట్టనున్న అభివృద్ధి, ఇతర పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. నగరంలోని అన్ని డివిజన్లలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయని, కానీ ఎమ్మెల్యే అబద్ధాలు ప్రచారం చేస్తూ మరోసారి గెలవాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నిజామాబాద్ అర్బన్‌లో పార్టీ కార్యకర్తలు, ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థిగా అర్బన్‌లో తనను ఆశీర్వదించాలని, అవినీతి, కమీషన్లు లేకుండా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. బూర్గుల ఇందిరా వినోద్, గోపిడి స్రవంతిరెడ్డి, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, ఎర్రం సుధీర్, నాగోళ్ల లక్ష్మీనారాయణ, పవన్, ప్రతాప్‌రెడ్డి, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

నామినేషన్ ర్యాలీని జయప్రదం చేయండి

నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థిగా బుధవారం నామినేషన్ దాఖలు చేస్తున్నానని, ఈసందర్భంగా నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పార్టీ శ్రేణులను కోరారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ర్యాలీకి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయేది డబుల్ ఇంజన్ సర్కార్ అని తెలిపారు. మహారాష్ట్ర ఎమ్మెల్యే రాజేష్ పడవి, అసెంబ్లీ ప్రభారీ అమర్‌సింగ్, నాయకులు, కార్పొరేటర్లు న్యాలం రాజు, లక్ష్మీనారాయణ, నారాయణ యాదవ్ స్రవంతిరెడ్డి, ప్రవళిక, సుక్క మధు, ఎర్రం సుధీర్, రోషన్, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయం



నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే.. బాజిరెడ్డికి మద్దతు తెలుపుతున్న ముదిరాజ్‌లు

- రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్ రూరల్: రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని పార్టీ రూరల్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ధీమా వ్యక్తం చేశారు. నగరంలోని ఆయన నివాసంలో మంగళవారం ఒలింపిక్ సంఘ జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని పాల్ద గ్రామానికి చెందిన మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పెద్దోళ్ల ప్రతాపరెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చూసి స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. సర్పంచ్ నవీన్, బీసీ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్, భాస్కర్ రెడ్డి, దేవన్న పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో మంగళవారం 350 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు, యువకులు, మహిళలు, వివిధ సంఘాల సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బాజిరెడ్డి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఖిల్లా డిచ్‌పల్లిలోని ముదిరాజ్ కుటుంబాలు బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ తీర్మానం చేసి, బాజిరెడ్డికి అందజేశారు. రూరల్ ఇన్‌చార్జి గంగాధర్‌గౌడ్, చింత శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ గడ్డం రాధకృష్ణారెడ్డి, గజవాడ జైపాల్, మహేందర్‌రెడ్డి, లొక్కిడి గిరి పాల్గొన్నారు.

బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్ రావాలి


గుండారంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి


కాంగ్రెస్‌లో చేరుతున్న ధర్మారం(బి) యువకులు

- నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

నిజామాబాద్ రూరల్: రాష్ట్రంలో పేదల బతుకులు బాగుపడలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ రూరల్ అభ్యర్థి రేకులపల్లి భూపతిరెడ్డి పేర్కొన్నారు. గుండారం, పాంగ్రా, గూడెం గ్రామాలలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. మూడోసారి బీఆర్ఎస్‌కు ఓటేస్తే గుండారం గుట్ట మొత్తం మాయమైపోతుందని ఎద్దేవా చేశారు. రూరల్ నియోజకవర్గంలో ఎంత మంది నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇచ్చారో ఎమ్మెల్యే బాజిరెడ్డి చెప్పాలన్నారు. మాట తప్పని, మడమ తిప్పని కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గుండారం గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ప్రకటిస్తామని తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్‌రెడ్డి, జిల్లా నాయకులు ముప్ప గంగారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పూర్ణచందర్ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొర్వ రాజేంద్రప్రసాద్, మహేందర్, రాజేశ్వర్, రాజేశ్వర్, సూర్య కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. రూరల్ అభ్యర్థి భూపతిరెడ్డి వారికి గులాబి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అమృతాపూర్ గంగాధర్, వాసు, ధర్మాగౌడ్, బాబి, నాగేశ్వరరావు, శ్రీధర్, చింతపల్లి రాధ, మధు, సన్నీ, పవన్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

వైభవంగా బోనాల పండుగ



డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం బోనాల పండుగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా గౌడ కులస్తులు బోనాలతో ఆలయానికి ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ వీ గంగాధర్‌గౌడ్ బోనం ఎత్తుకున్నారు. అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. గౌడ సంఘ అధ్యక్షుడు దశగౌడ్, సభ్యులు రమేష్‌గౌడ్, స్వామిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నరేష్‌గౌడ్, రామాగౌడ్ పాల్గొన్నారు.

‘గొర్రెల మందులు’ పంపిణీ



సిరికొండ: మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో పది గొర్రెల యూనిట్లకు ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారి బాబు రావు మంగళవారం తెలిపారు. మందులతో పాటు ఒక్క యూనిట్‌కు వంద కిలోల దాణాను అందించినట్లు తెలిపారు. అలాగే జీవాలకు పీపీఆర్ వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు తెలిపారు. పశు వైద్య సహాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్, సతీష్, గంగాదాసు, గొర్రెల పెంపకందారులు పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడటం సరికాదు

బాల్కొండ: కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన మహిళలను బీఆర్ఎస్ నాయకులు బెదిరించడం సరికాదని వన్నెల్(బి) కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. గ్రామంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఇటీవల గ్రామానికి చెందిన మహిళలు కాంగ్రెస్ అభ్యర్థి సునీల్‌రెడ్డికి మద్దతు తెలిపారన్నారు. ఆ మహిళల ఇళ్లకు బీఆర్ఎస్ నాయకులు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందకుండా చేస్తామని బెదిరించారన్నారు నాయకులు రాజు, రాజు, దేవేందర్, సంతోష్ ఉన్నారు.

బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయం


బీజేపీలో చేరిన నాయకులతో కులాచారి దినేష్

మోపాల్: వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని, రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని పార్టీ రూరల్ అభ్యర్థి కులాచారి దినేష్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం కులాస్‌పూర్, సిర్పూర్‌తోపాటు కాస్‌బాగ్ తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ రాంసింగ్ వివిధ పార్టీల కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈసందర్భంగా వారికి దినేష్‌కుమార్ బీజేపీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. నాయకులు ద్యాప రవి, పద్మారెడ్డి, పృథ్వీరాజ్, అనిల్, అరవింద్, ఇలెందర్, కిరణ్ పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండల కేంద్రంతో పాటు గడ్కోల్ గ్రామాల్లో మంగళవారం బీజేపీ రూరల్ అభ్యర్థి దినేష్ కులాచారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమన్నారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన నాయకులు దినేష్ సమక్షంలో బీజేపీలో చేరారు. నాయకులు పద్మారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేశ్వర్, రంజిత్‌రెడ్డి, బాబురావు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా.. నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: నగరాన్ని నా శక్తి మేర అభివృద్ధి చేశానని, మరో సారీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని జనార్దన్ గార్డెన్స్‌లో మంగళవారం విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని ప్రతి విశ్వ బ్రాహ్మణుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశానన్నారు. అలాగే బీసీబంధు కింద రూ.1లక్ష ఆర్థిక సహాయాన్ని విశ్వబ్రాహ్మణులకు అందించానని తెలిపారు. నాగారంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాన్ని పునఃనిర్మిస్తామన్నారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. మేయర్ నీతూకిరణ్, నాయకులు సత్య ప్రకాష్, రేసు హనుమాండ్లు, చిరంజీవ చార్యులు, గుత్ప సదానంద్ చారి, కటకం ప్రభు చారి పాల్గొన్నారు.

నిజామాబాద్‌నాగారం: రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా పేర్కొన్నారు. నగరంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం నగరంలోని భగత్‌సింగ్ కాలనీ, అర్సపల్లికి చెందిన వంద మంది బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గణేశ్ గుప్తా గులాబీ కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో జరిగిన అభివృద్ధి-సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు తెలిపారు. మేయర్ నీతూ కిరణ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సుజిత్‌సింగ్ ఠాకూర్, సూదం రవిచందర్, సిర్ప రాజు, మురళి, మతీన్, మీర్ ముంతాజ్ అలీ పాల్గొన్నారు.

అన్ని నియోజకవర్గాల్లో బీజేపీ జెండా ఎగురవేస్తాం


మాట్లాడుతున్న బస్వా లక్ష్మీనర్సయ్య

సుభాష్‌నగర్: జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని, అభ్యర్థులందరూ ప్రచారంలో గెలుపు దిశగా దూసుకెళ్తున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య పేర్కొన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.నిజామాబాద్ అర్బన్, బాల్కొండ, ఆర్మూర్ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమం బుధవారం ఉంటుందని, ఈసందర్భంగా నిర్వహించే ర్యాలీలను జయప్రదం చేయాలని కోరారు.

నగరానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి రాక

నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ నామినేషన్ ర్యాలీకి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గ అభ్యర్థి అన్నపూర్ణమ్మ నామినేషన్ ర్యాలీకి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, ఆర్మూర్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి నామినేషన్ ర్యాలీకి కేంద్రమంత్రి అజిత్ భట్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. 9న బోధన్ అభ్యర్థి వడ్డి మోహన్‌రెడ్డి, 10న నిజామాబాద్ రూరల్ అభ్యర్థి దినేష్ కులాచారి నామినేషన్ వేస్తారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓటు రూపంలో గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఎమ్మెల్యే రాజేష్ పడివి, అసెంబ్లీ ప్రభారీ అమర్‌సింగ్, అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, న్యాలం రాజు, లక్ష్మీనారాయణ, స్రవంతి రెడ్డి, ప్రవళిక, నారాయణ యాదవ్, సుక్క మధు, సుధీర్, విజయ్, కిషోర్, శివప్రసాద్ పాల్గొన్నారు.

జాగృతి కన్వీనర్ల నియామకం


సాయిచరణ్

నిజామాబాద్‌రూరల్: రూరల్ నియోజకవర్గంలోని మండల కమిటీలకు భారత జాగృతి సంస్థ కన్వీనర్లను నియమించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి నవీనా చారి, జిల్లా అధ్యక్షుడు అవంతిరావు సూచనల మేరకు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కన్వీనర్‌గా మల్లెల సాయిచరణ్, యువజన విభాగ కన్వీనర్‌గా సంతోష్ నాయక్, యువజన విభాగ కో - కన్వీనర్‌గా విక్కి, విద్యార్థి విభాగ కన్వీనర్‌గా ఆవుసుల రాము, రూరల్ మండలం కన్వీనర్‌గా గోదల జగన్ యాదవ్ నియమితులయ్యారు. సంస్థ ఆశయాలకు కట్టుబడి శక్తివంచన లేకుండా కృషి చేయాలని రూరల్ నియోజకవర్గ కన్వీనర్ సాయి చరణ్ వారికి సూచించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,200	వెండి (కిలో)	77,000
22 క్యారెట్స్	57,350	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	60	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మా ఊరి పొలిమేర-2 -11.00.10.30 భగవంత్ కేసరి -1.30, 7.20 విధి(తెలుగు)-4.30
స్క్రీన్-2	లియో(తెలుగు)- 1.40 ,10.20 మా ఊరి పొలిమేర-2(తెలుగు)-4.40 ఘోస్ట్(తెలుగు)-7.30
స్క్రీన్-3	కీడా కోలా(తెలుగు)-10.40,1.40, 4.40, 7.30, 10.15

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	నరకాసుర(తెలుగు)-10.35 కోలా(తెలుగు)-1.35 7.40 భగవంత్ కేసరి(తెలుగు)-4.15 ఘోస్ట్(తెలుగు)-10.20
స్క్రీన్-2	మా ఊరి పొలిమేర-2(తెలుగు)-1.15, 7.30,10.20 -లియో(తెలుగు)-4.05
స్క్రీన్-3	మా ఊరి పొలిమేర-2 -10.30 విధి(తెలుగు)-1.20 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-3.45 కృష్ణ ఘట్టం(తెలుగు)-7.10
స్క్రీన్-4	శంకర్ దాదా ఎంబీబీఎస్ -9.40 ఘోస్ట్(తెలుగు)-1.15 నరకాసుర(తెలుగు)-4.10 లియో(తెలుగు)-7.10 భగవంత్ కేసరి(తెలుగు)-10.35
దేవి	మా ఊరి పొలిమేర-2(తెలుగు)
నటరాజ్	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	కీడా కోలా(తెలుగు)

సంక్షిప్తం

క్రీడాకారులకు అభినందన



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి)సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థినులు ఇటీవల నగరంలో నిర్వహించిన మహమ్మద్ ఇల్యాస్ బాబర్ మెమోరియల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడాకారులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ అర్బన్ అభ్యర్థిగా శివకుమార్



ఖలీల్‌వాడి: రాబోయే ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థిగా ఎం శివకుమార్ పోటీ చేయనున్నట్లు పార్టీ సీనియర్ నాయకులు పరుచూరి శ్రీధర్ తెలిపారు. నగరంలోని కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా శివకుమార్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం శివ కుమార్, నాయకులు నీలం సాయిబాబు, మురళి, సత్యం, జన్నారపు రాజేశ్వర్, ఆకుల అరుణ, మోహన్, రమేష్, రాజు పాల్గొన్నారు.

మోదీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు



ఇందల్వాయి: హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో మంగళవారం జరిగిన ప్రధాని మోదీ బహిరంగ సభకు రూరల్ బీజేపీ అభ్యర్థి దినేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. గన్నారం సర్పంచ్ మోహన్‌రెడ్డి, నాయిడి రాజన్న, చిన్ను, ప్రదీప్‌రెడ్డి, శ్రావణ్ ఉన్నారు.